క్లుప్తంగా

మంత్రి 'ఎర్రబెల్లి'ని కలిసిన సీఐ, ఎస్సై


మంత్రికి బొకే ఇస్తున్న సీఐ విశ్వేశ్వర్‌రావు

పాలకుర్తిటౌన్: మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును పాలకుర్తి సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ రావు, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, బుధవారం హనుమకొండలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌజ్‌లో కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ
దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన జనగామ శ్రీలక్ష్మి ట్రాక్టర్ షోరూమ్ యాజమాన్యం జక్కుల కుమార్, మహేష్ బ్రదర్స్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం హనుమకొండ సర్క్యూట్ గెస్ట్‌హౌజ్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు కిష్టయ్య పాల్గొన్నారు. అలాగే స్థానిక ఎస్సై మునావత్ రమేష్‌నాయక్.. మంత్రి ఎర్రబెల్లికి పుష్పగుచ్ఛం ఇచ్చి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు.

పల్లాను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు



రఘునాథపల్లి: రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్ పార్టీ నాయకులతో కలిసి బొకె అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని బీఆర్‌ఎస్ మరింత బలోపేతానికి పాటుపడాలని పల్లా సూచించినట్లుగా రమేష్ తెలిపారు. నాయకులు గొరిగె రవి, తాటికొండ వెంకటేష్‌యాదవ్, చిక్కుడు కొమురయ్య తదితరులు ఉన్నారు.

కాపర్ వైర్ చోరీ నిందితుల అరెస్ట్

చిల్పూరు: మల్కాపూర్‌లో ఇటీవల ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తుకెళ్లి కాపర్ వైరు చోరీ కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేసినట్లు ఎస్సై వినయ్‌కుమార్ తెలిపారు. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మాట్లాడుతూ కాపర్ వైర్ చోరీ చేసేవారు ఒక గ్రూపుగా తయారై వ్యవసాయ బావులకు దూరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను టార్గెట్‌గా ఎంచుకుంటున్నారని అన్నారు. హనుమకొండకు చెందిన దస్తం శ్రీకాంత్, ధర్మసాగర్‌కు చెందిన కరీం శివ, మోతె సారంగపాణి, దహేగాంకు చెందిన గంధం ప్రశాంత్ అదుపులో ఉన్నట్లు తెలిపారు.
మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు..
గతంలో మాదిరిగా ఫొటోలు తీసి వెళ్లగొట్టడం అనేది ఇక నుంచి ఉండదని నంబర్ లేకుండా, మద్యం సేవించి వాహనం నడిపితే 420 కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి సీజ్ చేస్తామని ఎస్సై తెలిపారు.

ముగ్గురికి రిమాండ్

దేవరుప్పుల : మండలంలోని కోలుకొండలో మార్కెట్ డైరెక్టర్ బోనగిరి యాకస్వామిపై హత్యాయత్నానికి పాల్పడిన ముగ్గురిని బుధవారం అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై మునావత్ రమేష్‌నాయక్ తెలిపారు. ఈ నెల 1వ తేదీ రాత్రి కోలుకొండలో భూతగాదలో తమకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నాడనే కక్ష్యతో యాకస్వామి కోళ్ల ఫామ్ వద్ద ఇదే గ్రామానికి చెందిన దాయాదులు బోనగిరి మురళి, శివప్రసాద్, సోమరాజు కలిసి కత్తులతో హత్యాయత్నానికి పాల్పడగా తీవ్రగాయాలపాలై తృటిలో తప్పించుకొని ఆస్పత్రిలో చేరింది విదితమే. ఈ విషయమై బాధితుడి ఫిర్యాదు మేరకు సదరు నిందితులను అరెస్టు చేసి జనగామ కోర్టులో హాజ రు పర్చగా రిమాండ్ చేసినట్టు ఎస్సై వివరించారు.

తాటికొండ రామాలయ ప్రధాన అర్చకుడి మృతి


రంగాచార్యులు (ఫైల్)

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామ రామాలయ ప్రధాన అర్చకులు సౌమిత్రి రంగాచార్యులు (65) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతిచెందాడు. గ్రామంలో దాదాపు 40 ఏళ్లుగా అర్చక వృత్తి చేస్తున్న రంగాచార్యులు మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న తాటికొండతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో గ్రామానికి చేరుకుని ఆయన భౌతికకాయాన్ని సందర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. అతడికి భార్య, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు.
పలువురి సంతాపం
రంగాచార్యులు మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, జెడ్పీటీసీ రవి, వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, సర్పంచ్ ఉమాదేవి, మాజీ జెడ్పీటీసీ బలరాములు, మధుసూదన్ రెడ్డి ప్రగాఢ సంతాపం తెలిపారు.

అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ


జనగామ రూరల్: ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న దివ్యాంగులు


జనగామ రూరల్: తల్లిదివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో..


రఘునాథపల్లి: కేక్ కట్ చేస్తున్న బాలమ్మ, దివ్యాంగులు

రఘునాథపల్లి: అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ అని దివ్యాంగుల జిల్లా అధ్యక్షురాలు ఎడ్ల బాలమ్మ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సైబర్‌హుడ్ సెంటర్‌లో బ్రెయిలీ జయంతి వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి మాట్లాడారు. చూపు కోల్పోయిన వారు ధైర్యంగా ముందుకు పోవాలని ఆమె కోరారు. ఏపీఎం సారయ్య, సీసీ జంపయ్య, ఎస్‌హెచ్‌సీ కార్యకర్త రేణుక, సీఆర్పీ లలిత, అనూష, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.
జనగామ రూరల్: లూయిస్ బ్రెయిల్ జన్మదిన వేడుకలు ఎన్‌పీఆర్‌డీ, తల్లి దివ్యాంగుల సంఘం, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
బ్రెయిలీ లిపిని విస్తృతం చేయాలి
స్టేషన్‌ఘన్‌పూర్: అంధులు, పాక్షిక దృష్టి లోపం కలిగిన వారి కోసం వినియోగించే బ్రెయిలీ లిపిని విస్తృతం చేయాలని ఎన్‌పీఆర్‌డీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను శివునిపల్లిలోని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రడపాక యాదగిరి, పాలకుర్తి విశ్వనాథం, పిట్టల కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
బచ్చన్నపేట: దృష్టిలోపం ఉన్న వారి హక్కుల పరిరక్షణకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని ఎన్‌పీఆర్‌డీ మండల కార్యదర్శి కొత్తపల్లి రమేష్ అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కామిడి సిద్దారెడ్డి, గోదల ఐలయ్య, జీ.సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయాలి


చిల్పూరు: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కుమార్, శ్రీధర్‌రావు, ఎంపీపీ

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్ పార్టీని మరింతగా బలోపేతం చేయాలని పార్టీ ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ఇన్‌చార్జ్ ఆకుల కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేష్ అన్నారు. శివునిపల్లిలో ఎమ్మెల్యే రాజయ్య ఆదేశాల మేరకు పార్టీ క్లస్టర్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడారు. ఎంపీటీసీలు బూర్ల లతాశంకర్, గుర్రం రాజు, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, ఏఎంసీ డైరెక్టర్ చిగురు సరిత, కృష్ణారావు, యేసుబాబు, శ్రీను, చిట్టిబాబు, మమత తదితరులు పాల్గొన్నారు.
చిల్పూరు: ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నా ప్రతిపక్షాలు ఏదో ఒకటి ఆరోపిస్తున్నాయని, ఇక నుంచి సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని బీఆర్‌ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల కరపత్రాలను పల్లగుట్టలో బుధవారం ఆవిష్కరించి వారు మాట్లాడారు. చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు, పార్టీ ఆఫీస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆకుల కుమార్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితబాలరాజు, సర్పంచ్ బొట్టు మానస, నాయకులు రంజిత్‌రెడ్డి, భూక్య రమేష్‌నాయక్, రత్నాకర్‌రెడ్డి, గట్టయ్య, రవిచంద్ర, హరీష్, శ్యాంసుందర్‌రెడ్డి, చేరాలుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు బీజేపీతోనే సాధ్యం


నర్మెట: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్మెట: సంక్షేమ పథకాల అమలు ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీతోనే సాధ్యమని పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప అన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు ఆధ్వర్యంలో నర్మెట చౌరస్తాలో బుధవారం సంక్షేమ, అభివృద్ధి పథకాలతో కూడిన కేంద్రప్రభుత్వ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. నాయకులు అఫ్జల్, బండి శ్రీనివాస్, చిర్ర తిరుపతిరెడ్డి, పిన్నింటి శ్రీనివాస్ రెడ్డి, రాంబ్రహ్మచారి, రాంనర్సింహారెడ్డి, బైకాని రంజిత్, కలకుంట్ల రాజేందర్, పాతూరి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.
క్యాలెండర్ ఆవిష్కరణ
జనగామ రూరల్: వడ్లకొండలో బీజేపీ మండలం కమిటీ ఆధ్వర్యంలో బేజాడి బీరప్ప కేంద్ర పథకాలతో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఉపేందర్, మహిపాల్, మహేందర్, భాస్కర్‌రెడ్డి, ముక్క స్వామి పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ

జనగామ రూరల్: పట్టణానికి చెందిన ఉమా మహేష్ కూతురు భూమిశ్రీ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని వర్ధన్ ఆశ్రమంలో అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. పవన్ రాజ్, బెజాడీ హరీష్, బన్నీ, మంతెన మణి, బీమ్‌రాజ్ పాల్గొన్నారు.

రేంజర్ల రాజేష్‌ను అరెస్టు చేయాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న బ్రాహ్మణ సంఘం బాధ్యులు, హిందూ సంఘం సభ్యులు

స్టేషన్‌ఘన్‌పూర్: హిందువుల చదువుల తల్లి సరస్వతి దేవిని అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్‌ను తక్షణమే అరెస్టు చేసి కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ డివిజన్ కేంద్రంలో శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం, అయ్యప్ప భక్తులు, హిందూ సంఘాలు, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ముందుగా జంటపట్టణాలైన శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక బస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు తాండ్ర శేఖరశర్మ, జోష్యం వినయ్‌శర్మ, అయ్యప్ప సేవా సమితి జిల్లా కార్యదర్శి పెసరు సారయ్య మాట్లాడారు. చదువుల తల్లి సరస్వతి దేవతను దూషిస్తూ రేంజర్ల రాజేష్ వ్యాఖ్యలు చేశాడని మండిపడ్డారు. సతీష్, పార్శి కృష్ణారావు, రాజేశ్వరాచారి, కిషోర్‌కుమార్, గణేష్‌రెడ్డి, రంగారావు, హేమంత్‌రాజ్ తదితరులు ఉన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

తరిగొప్పుల: ప్రతీ మూడు నెలలకు ఒకసారి మండల పరిధిలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మొదలైన అంశాల పురోగతి, నిర్వహణ ,ప్రగతిపై నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ జొన్నగోని అరితాసుదర్శన్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం స్థానిక రైతు వేదికలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఎప్పటి మాదిరిగానే ఆరోగ్య శాఖకు సంబంధించి మండల స్థాయి అధికారి హాజరుకాకపోవడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు అధికారికి మెమో జారీ చేయవలసిందిగా సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలుకు కాంగ్రెస్‌తో కలిసి బీజేపీ అడ్డుపడుతుందన్నారు. మండలకేంద్రంలో శాఖ గ్రంథాలభవన నిర్మాణానికి చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి స్థల పరిశీలన చేశారు. సమావేశంలో ముద్దసాని పద్మజావెంకట్‌రెడ్డి,వైస్ ఎంపీపీ చెన్నూరి ప్రమీల, కోఆప్షన్ మెంబర్ ఏరువ ఇన్నమ్మ,ఎంపీడీఓ జయరావు, తహసీల్దార్ మందాడపు రామారావు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గ్రామసభలో సమస్యల ఏకరువు
రఘునాథపల్లి: మండలంలోని రామన్నగూడెంలో జరిగిన గ్రామసభలో గ్రామస్తులు సమస్యలు ఏకరువు పెట్టారు. బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ రేగాటి రవీందర్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తాగు నీటి సమస్య, లికేజీలు, అపరిష్కృత సమస్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభకు అధికారులు ఎవరూ రాకపోవడంపై గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరి సహకారం అవసరమని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి ఎండి యాకుబి, మాజీ సర్పంచ్ యాకుబ్‌అలీ, ఉపసర్పంచ్ నాగం శ్రీనివాస్, వార్డు సభ్యులు వెంపాల శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ మదారు, కారోబార్ నల్ల రాజు, వాకిటి నర్సిరెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

'రైతుబంధు' అందక ఆవేదన


తహసీల్దార్‌తో మాట్లాడుతున్న రైతులు

లింగాలఘణపురం: మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సుమారు 70 మంది రైతులకు యాసంగిలో రైతుబంధు పథకంలో పెట్టుబడి కోసం వచ్చే డబ్బులు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. బుధవారం నాగారం రైతులు తహసీల్దార్ అంజయ్యకు రైతుబంధు ఇప్పించాలని వినతి పత్రం సమర్పించారు. రైతు బంధు పథకం ప్రారంభమైనప్పటి నుంచి వచ్చాయని వానాకాలంలో కూడా వచ్చాయని, యాసంగికి సంబంధించి రావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందరి రైతులకు బ్యాంకుల్లో ఎకరానికి రూ.5వేలు జమ అవుతుండగా తమ ఖాతాల్లో జమ కావడంలేదని తహసీల్దార్‌కు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ అంజయ్య మాట్లాడుతూ కోర్టు కేసులు ఉంటే రావడంలేదని, పహణీలో సదరు రైతుల సర్వే నంబర్లు నిషేధిత జాబితా (ప్రోహిబిటెడ్)లో ఉంటే కూడా రావని చెప్పారు. రైతులు గొరిగె మదార్, కృష్ణ, కొడె ఆంజనేయులు, ఎల్లగౌడ్, ఉప్పల గోవర్దన్, బాలరాజు, దండు రమేష్, కేమిడి శ్రీశైలం, సానికె రమేష్, నంద రాములు, గొల్లపల్లి సుదర్శన్ ఉన్నారు.

21వ రోజుకు చేరిన క్రికెట్ టోర్నమెంట్

స్టేషన్‌ఘన్‌పూర్: క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని మల్లికుదుర్ల, ధర్మపురం, కరుణాపురం గ్రామాల సర్పంచ్‌లు గోదాల రాజిరెడ్డి, మునిగాల యాకోబు, కలకోటి అనీల్ అన్నారు. మండలంలోని నమిలిగొండలో కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా 21వ రోజైన బుధవారం వారు ముఖ్య అతిథులుగా హాజరై మ్యాచ్‌ను ప్రారంభించారు. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లు ముగియగా నేడు సెమీఫైనల్స్ నిర్వహించనున్నారు. నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్‌యాదవ్, బీఆర్‌ఎస్ నాయకులు బెలిదె వెంకన్న, శంకర్, గట్టయ్య, రవీందర్‌యాదవ్, నర్సింహారెడ్డి, మల్లిఖార్జున్, రాంగోపాల్‌రెడ్డి, రాజేష్‌నాయక్, సుధాకర్‌బాబు, నాగరాజు, ప్రభాకర్ ఉన్నారు.

నరేష్‌కు సేవారత్న అవార్డు


అవార్డు అందుకుంటున్న నరేష్

బచ్చన్నపేట: సేవారత్న జాతీయ అవార్డును ఎస్‌ఆర్‌హెచ్‌సీ జిల్లా అధ్యక్షుడు జంగిటి నరేష్ అందుకున్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని పుచ్చలంపల్లి సుందరయ్య విజ్ఞాన భవనంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నరేష్‌కు సాహిత్య నిపుణులు, ఎంఎల్సీ గోరేటి వెంకన్న, రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్, అవార్డు ప్రదానోత్సవ రూపకర్త గద్దల మహేందర్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మండలానికి చెందిన పలురంగాలకు చెందిన వారు నరేష్‌ను అభినందించారు.

సామాజిక న్యాయమే 'ఎమ్మెస్పీ' లక్ష్యం


స్టేషన్‌ఘన్‌పూర్: ఆవిర్భావ వేడుకల్లో నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని ప్రజలందరికీ అందించడమే మహాజన సోషలిస్టు పార్టీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ ఎనుముల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాయకులు చాడ ఏలియా, శ్రీధర్, నాగరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.
అణగారిన వర్గాలకు ఎమ్మెస్పీ అండ
రఘునాథపల్లి: అణగారిన వర్గాల ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండటమే ఎమ్మెస్పీ జెండా లక్ష్యమని మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొయ్యడ మల్లేష్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ మండల ఇన్‌చార్జ్ సుంచు సురేందర్ ఆధ్వర్యంలో ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ మండల కన్వీనర్ ఎండీ రఫీ జెండాను ఆవిష్కరించారు. కుమార్, కుమార్, అశోక్, నాగేష్ పాల్గొన్నారు.
ఎమ్మెస్పీ ఆవిర్భావ వేడుకలు
లింగాలఘణపురం: మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సందెన రవీందర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ప్యాట ముత్తయ్య, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రాగల్ల రమేష్, ప్యాట రాములు, వెంకటేష్, అజయ్ పాల్గొన్నారు.
మందకృష్ణ హయాంలోనే దళితులకు ఆత్మగౌరవం
దేవరుప్పుల: ఎమ్మెస్పీ వ్యవస్థాపకుడు మందకృష్ణ హయాంలోనే దళితులకు ఆత్మగౌరవం దక్కిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ అన్నారు. మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఆయన ఆవిష్కరి మాట్లాడారు. వేణు, బన్నీ, పవన్, సందీప్ ఉన్నారు.
పార్టీ బలోపేతానికి కృషి
నర్మెట: మహాజన సోషలిస్టు పార్టీ బలోపేతానికి అన్నివర్గాల వారు కృషిచేయాలని మండల ఇన్‌చార్జ్ కంతి చరణ్ కుమార్ అన్నారు. ఎమ్మెస్పీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలకేంద్రం చౌరస్తాలో జెండా ఆవిష్కరణ చేసిన ఆయన మాట్లాడారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.
సామాజిక న్యాయమే ఎజెండాగా పనిచేయాలి
జఫర్‌గఢ్: సామాజిక న్యాయమే ఎజెండాగా పనిచేసి మహాజన రాజ్యాధికారం కోసం కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ చింత ఎల్లస్వామి కోరారు. ఎమ్మెస్పీ అవిర్భావ వేడుకలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించారు. హరికృష్ణ, ఎల్లస్వామి, చరణ్‌కే రాజు, తేజ, రాజు, రాజు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం



కొడకండ్ల: ఆపదలో పేదల ఆరోగ్యానికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వైస్ ఎంపీపీ మిట్టపల్లి వీరసోములు, ఆర్‌ఎస్‌ఎస్ కన్వీనర్ వెంకన్న అన్నారు. బుధవారం ఏడునూతుల గ్రామంలో భిక్షమ్మ, రాజమ్మ, రాఘవులుకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేసి మాట్లాడారు. ఉపసర్పంచ్ వెంకన్న, బీఆర్‌ఎస్ నాయకులు బ్రహ్మచారి, లింగయ్య, బాబర్, అయిలయ్య పాల్గొన్నారు.

బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి


పాలకుర్తి: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రఘునాథపల్లి: ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జ్యోతి శ్రీహరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో మండల నోడల్ అధికారి రఘునందన్‌రెడ్డి టీఎస్‌యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి టి. జంపయ్య, పి.ఇన్నారెడ్డి, భాస్కరాచారి, లక్ష్మి, నర్సయ్య, రాములు, రవీందర్, లక్ష్మి, అజ్మతుల్లా, అసుంతా, అనితకుమారి, రాజేందర్ పాల్గొన్నారు.
టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ
నర్మెట: స్థానిక విద్యావనరుల కేంద్రం ఆవరణలో మండల నోడల్ అధికారి ఐ. వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎస్‌యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి యాదవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య, కోశాధికారి రాజ్‌కిరణ్, ఉపాధ్యాయులు శ్రీహరి, కన్నయ్య, రాజసులోచన పాల్గొన్నారు.
పాలకుర్తిలో..
పాలకుర్తి: మండల కేంద్రంలోని రిసోర్స్ సెంటర్‌లో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో సంవత్సరం నూతన సంవత్సరం క్యాలెండర్, స్టిక్కర్‌ను, డైరీని మండల అధికారులు, సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు యాకాంతరావు, మండల నోడల్ అధికారి యాకయ్య, సంఘం మండల అధ్యక్షుడు బాబయ్య, శ్రీనినాస్, రమేష్, గిరిప్రసాద్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది

కొడకండ్ల: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి, బిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని నాల్గో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వీహెచ్‌ఎన్‌డీ కార్యక్రమంలో తల్లులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఏఎన్‌ఎంలు సైదమ్మ, జ్యోతి, అంగన్‌వాడీ టీచర్లు మైముదా, సరిత, ఉప్పలక్ష్మి, మంజుల, మాధవి, ఆశ కార్యకర్తలు శారద, మమత, ధనలక్ష్మి, శ్రీదేవి ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బాలికల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేయడం అభినందనీయం



దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల బాలికల పరిరక్షణ కోసం ఉన్నతాధికారుల అసోసియేషన్ కృషి చేయడం అభినందనీయమని హెచ్‌ఎం శ్రీలత పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కామారెడ్డిగూడెం హైస్కూల్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సెక్రెటరీస్, అడ్మినిస్ట్రేటివ్ ప్రొఫెషనల్ హైదరాబాద్ సౌజన్యంతో గణిత ఉపాధ్యాయురాలు టి.నిహారిక బాలికలకు శానిటరీ న్యాప్కిన్లు, లెగ్గిన్లు పంపిణీ చేశారు.

నివాళి

రఘునాథపల్లి: ఫతేషాపూర్‌కు చెందిన గడ్డం ఎల్లయ్య (70) అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రాసమల్ల కొమురయ్య బుధవారం సంఘం నాయకులతో కలిసి ఫతేషాపూర్ చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భవన నిర్మాణ కార్మికుడైన మృతుడి కుమారుడు యాదగిరిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నాయకులు సుధాకర్, భిక్షపతి, యాదగిరి, ఎల్లయ్య, ఆదాం, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలపై కళాజాతా



తరిగొప్పుల: రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో కళాజాతా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు ఆసరా, కల్యాణలక్ష్మి, దళిత బంధు, రైతుబంధు, అమ్మ ఒడి, ఆరోగ్యలక్ష్మి, మిషన్‌కాకతీయ, భగీరథ, కంటి వెలుగు, హరితహారం, పల్లెప్రగతి తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవీందర్, కారోబార్ సాంబారి కృష్ణమూర్తి, కళాజాత బృందం సభ్యులు బానోత గణేష్, పిన్నింటి రత్నం, బావండ్లపల్లి చిరంజీవి, కనక రాజు, హరిప్రసాద్, శ్రీనివాస్, చామంతి తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



బచ్చన్నపేట: విద్యారంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బి.లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఎండి.అంకుషావళి అధ్యక్షతన బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నోడల్ అధికారి డీవీఎల్‌ఎస్.మూర్తి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఆయన మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, సత్యవర్ధన్ రెడ్డి, అంబదాస్, యాదగిరి, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, ప్రవీణ్, ఖలీల్, రాజేందర్, భాస్కర్, సుధాకర్ పాల్గొన్నారు.

వన భోజనాలను విజయవంతం చేయండి

బచ్చన్నపేట/చిల్పూరు: గౌడ అఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేదీన జిల్లా కేంద్రంలోని చంపక్‌హిల్స్ సమీపంలోని మామిడి తోటలో నిర్వహించే ఆత్మీయ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేముల లక్ష్మణ్ గౌడ్, చిల్పూరు గోపా మండల అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు వేర్వేరుగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రంగు బాలకృష్ణగౌడ్, శ్రీధర్‌గౌడ్, ఆరె సతీష్ గౌడ్, ఎలికట్టె నాగరాజు, కొయ్యడ రాందాస్, రంగు హరీష్, మధు తదితరులు పాల్గొన్నారు.